క్లుప్తంగా

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

దర్శి: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.మాధవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 2023–24 ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2010 సెప్టెంబర్ 1 నుంచి 2024 ఆగస్టు 31వ తేదీలోపు జన్మించి ఉండాలని, బీసీ, ఓసీ అభ్యర్థులు 2013 సెప్టెంబర్ 1 నుంచి 2015 ఆగస్టు 31లోపు జన్మించి ఉండాలని తెలిపారు. ఇంటర్‌లో చేరేందుకు 2023–24 సంవత్సరంలో 10వ తరగతి చదివి మొదటిసారి ఉత్తీర్ణులై ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్ష రూపాయలు లోపు ఉండాలని చెప్పారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్షను మార్చి 10వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాలకు 94933 58538 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

26న ఉపాధ్యాయ పోస్టులకు పరీక్షలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని సెయింట్‌పాల్స్‌లో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీన సెకండరీ గ్రేడ్, 27న స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు సెయింట్‌పాల్స్ విద్యాసంస్థల అధినేత గోనె ఆశీర్వాదం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12, 13వ తేదీల్లో నిర్వహించాల్సిన పరీక్షలు ఎంప్లాయిమెంట్ ద్వారా నమోదు చేసుకున్న అభ్యర్థుల అడ్రస్‌లు, పిన్‌కోడ్‌లు లేని కారణంతో పాటు ఇతర కొన్ని అనివార్య కారణాలతో వాయిదా పడ్డాయి. పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాలని ఆయన కోరారు.

ఏజీపీగా సంగీతరావు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజీపీగా సంగీతరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన 21 ఏళ్లుగా న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. స్వగ్రామం మండలంలోని ఆదిమూర్తిపల్లె పంచాయతీ జమ్ములపల్లె నివాసి. ప్రస్తుతం ఏజీపీగా వ్యవహరిస్తున్న వల్లెల వెంకటరామిరెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు న్యాయవాదులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మదార్‌పల్లి బాషా

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరుకు చెందిన షేక్ మదార్‌పల్లి బాషాను వైఎస్సార్ మైనార్టీ కమిటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ వి.ఖాదర్‌బాషా, ఎమ్మెల్యే అన్నా రాంబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తూ విజయానికి మైనార్టీలు పాటుపడతారని పేర్కొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ

తర్లుపాడు: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు ఏపీఎం పిచ్చయ్య ఓ ప్రకటనలో తెలిపారు. అతిథులుగా గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు వలంటీర్లకు వందనం

యర్రగొండపాలెం: స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు నియోజకవర్గ స్థాయి వలంటీర్లకు వందనం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని, ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన వలంటీర్లకు సేవా వజ్రా, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు ఆయన అందజేస్తారన్నారు. నియోజకవర్గంలోని వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

జగనన్న గెలుపే నా గెలుపు

- వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: వచ్చే ఎన్నికల్లో మార్కాపురం అసెంబ్లీ స్థానం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గెలుపే తన గెలుపుగా భావిస్తానని, ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలోని తన నివాసంలో పార్టీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసేలా సమాయత్తం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షంషేర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, యార్డు డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, కోఆప్షన్ సభ్యుడు వనజాక్షి చెన్నారెడ్డి, పత్తి కృష్ణ, తాడిపత్రి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలకు సెల్యూట్

మార్కాపురం: ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డ్వాక్రా బజారులో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. వలంటీర్ల సేవలను గుర్తించి ప్రభుత్వం సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు అందించడం అభినందనీయమన్నారు. లంచాలు, వివక్షకు అవకాశం లేకుండా విధులు నిర్వర్తిస్తున్న వలంటీర్లందరికీ సెల్యూట్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎంసీ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కొండయ్య, డీఎల్‌డీఓ సాయికుమార్, ఎంపీడీఓ చందన, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీటీసీ వీరయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు



వలంటీర్‌కు ప్రశంస పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

వైద్యులంతా ఎన్నికల్లో మద్దతు తెలపాలి



బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాద్‌రెడ్డిలను సత్కరిస్తున్న వైద్యులు బాలయ్య

దర్శి: నియోజకవర్గంలోని వైద్యులందరూ ఎన్నికల్లో సహకరించి వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. పట్టణంలోని ప్రధాన ఆస్పత్రులు, ఇతర వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు మంగళవారం కలిసి మాట్లాడారు. వైద్యులు వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తిలో లేకున్నా వైద్యంపై ప్రేమతో తానూ ఎంబీబీఎస్ చదివానని చెప్పారు. తన తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డి వారసత్వంగా రాజకీయాలు, వ్యాపారాల్లోకి రావాల్సి వచ్చిందన్నారు. మీ తోటి డాక్టర్‌కు అందరూ సపోర్ట్ చేసి ఓట్లేసి తమ సిబ్బందితో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన కలిసిన వారిలో డాక్టర్‌లు కోటిరెడ్డి, కృష్ణారెడ్డి, బాలయ్య, విక్రమ్, ఝాన్సీ, ప్రభావతి, సోనార్‌బాబు, దుర్గారావు, రాజేష్, రామాంజనేయులు, ఆనంద్‌బాబు, హర్ష ఉన్నారు. వైద్యవిభాగం అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్‌ఎం బాషా, వ్యవసాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ముండ్లమూరు: మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన నారాయణకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్షా ఇరవై వేల రూపాయల చెక్కును దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన మీనిగ నాగేంద్రం ఇటీవల మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. వైద్య ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడే వారికి జగనన్న ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని శివప్రసాదరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు గూడాల లింగారెడ్డి ఉన్నారు.

దర్శి: మండలంలోని శామంతపూడి గ్రామానికి చెందిన పోకిరి సుబ్బులుకు లక్షా ఇరవై వేల రూపాయలు, మోటుపల్లి గ్రామానికి చెందిన గుంటక రామసుబ్బమ్మకు రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అందజేశారు.



చెక్కు అందజేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

నేడు కల్లూరులో మన ఊరికి మన శివన్న

కురిచేడు: మండలంలోని కల్లూరులో మన ఊరికి మన శివన్న కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్లు జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

కంభం: బేస్తవారిపేట మండలం పూసలపాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను గిద్దలూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి కంభం ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం పరామర్శించారు. బార్లకుంటకు చెందిన రైతులు వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, శ్రీరాములు ఆటోలో వెళ్తుండగా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వైద్యశాలకు చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. పోలీసు అధికారులతో మాట్లాడి ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.



డీఎస్పీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

జంకెను కలిసిన తాళ్లూరు నాయకులు



జంకెతో వైఎస్సార్ సీపీ నాయకులు

తాళ్లూరు (ముండ్లమూరు): ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ జంకె వెంకటరెడ్డిని తాళ్లూరు వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం మంగళగిరిలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో అభినందించారు. వెంకటరెడ్డిని కలిసిన వారిలో ప్రకాశం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, నాయకులు కైపు అశోక్‌రెడ్డి, బచ్చు సుబ్బారెడ్డి ఉన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో ఏపీఐఐసీ చైర్మన్ జంకె

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మంగళవారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన జంకె వెంకట్‌రెడ్డికి ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.



ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకట్‌రెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దుర్గ గుడి చైర్మన్ రాంబాబు

జాతీయ సైన్స్ దినోత్సవ కరపత్రం ఆవిష్కరణ

కురిచేడు: జాతీయ సైన్స్ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ దర్శి ఏరియా కో ఆర్డినేటర్ కరిముల్లా మంగళవారం ఎంఈఓ వస్త్రాంనాయక్, వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీఎస్‌ఆర్ సాయి చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. స్థానిక వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నియోజకవర్గ స్థాయి సైన్సు ఉపాధ్యాయుల స్కూలు కాంప్లెక్సు సమావేశం నిర్వహించారు. దర్శి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు కరపత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సైన్స్ ఉపాధ్యాయులను కోరారు.

అరటి తోట ధ్వంసంపై కేసు

గిద్దలూరు రూరల్: మండలంలోని జయరాంపురం గ్రామానికి చెందిన నందం ప్రభాకర్‌రావు అరటి తోటను దుండగులు ధ్వంసం చేసిన సంఘటనపై స్థానిక సీఐ వైవీ సోమయ్య మంగళవారం కేసు నమోదు చేశారు. అరటి తోటలో సుమారు 100 చెట్లను దుండగులు ధ్వంసం చేసి రైతుకు నష్టపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని సీఐ తెలిపారు.

సంక్షిప్తంగా

పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత

మార్కాపురం: గ్రూపు 1, 2 తదితర కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమయ్యేవారు తెలుగు అకాడమీ ముద్రించిన పుస్తకాలు ఉపయోగించుకోవాలని స్థానిక జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం ఉపాధ్యాయుడు కదం శ్రీనివాసరావు తన సోదరుడు శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ మాజీ రెక్టార్ కదం నాగేశ్వరరావు రచించిన ఏపీపీఎస్సీ పోటీ పరీక్షల పుస్తకాలను స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని గ్రంథాలయానికి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీఎల్ రమేష్‌బాబు, శివప్రసాద్, డేనియర్ ప్రభాకర్, రజనీకుమార్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు కార్యదర్శుల అభినందనలు

తర్లుపాడు: మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న బి.చంద్రశేఖరరావుకు ఎంపీడీఓగా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా ఆయనను మంగళవారం పంచాయతీ సెక్రటరీలు, ఇన్‌చార్జి ఈఓఆర్‌డీ బాలకృష్ణ కలిసి అభినందనలు తెలిపారు. పంచాయతీల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని వారికి ఎంపీడీఓ సూచించారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

దర్శి: విద్యార్థులు చట్టాలపై అవగాహన చేసుకోవాలని న్యాయవాది బి.సుబ్బారెడ్డి సూచించారు. స్థానిక గౌతమి గ్రామర్ స్కూల్లో సోషల్ జస్టిస్ డే సందర్భంగా విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన ఉంటే ఉన్నత విలువలు పొందుతారన్నారు. ప్రతి విద్యార్థి తాను నడుచుకోవాల్సిన పద్ధతులు, చదువులో ఉండాల్సిన లక్షణాలు తెలుసుకుని మంచి జీవితానికి పునాదులు వేసుకోవాలని సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

పొదిలి రూరల్: ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఉప్పలపాడు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుగుణకుమార్ పేర్కొన్నారు. పొదిలి మండలంలోని కుంచేపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ మెరుగైనా వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ వైద్య శిబిరంలో 413 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, రక్తహీనత బాధితులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు జి.ఆనందబాబు, ఆర్.రేఖారెడ్డి, పి.శరత్ చంద్ర, జె.ఉమ, సూపర్‌వైజర్ లేళ్ల శ్రీనివాసరెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు, 104 సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత



వీల్‌చైర్ అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శి: నడవలేక ఇబ్బంది పడుతున్న దివ్యాంగుడు బత్తుల శ్రీనుకు దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంజూరు చేసిన వీల్ చైర్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం శివరాజనగర్‌లో బాధితుడికి అందజేశారు. అడగగానే వీల్‌చైర్ ఇచ్చి దాతృత్వం చాటుకున్న శివప్రసాద్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, ముప్పూరి బ్రహ్మయ్య, మల్లే రామకృష్ణ, బత్తుల వెంకటేశ్వర్లు, దొంత ఏడుకొండలు, కరిపిరెడ్డి రమణారెడ్డి, చల్లా నారాయణరాజు, తన్నీరు అంకమ్మరావు, పోరుమామిళ్ల శ్రీను, కవలకుంట్ల లాజరు, షేక్ మస్తాన్, క్షత్రి పెంచలు, సానికొమ్మ చలపతి పాల్గొన్నారు.

దొనకొండ ప్రజలకు ధన్యవాదాలు



సమావేశంలో మాట్లాడుతున్న రమణారెడ్డి



విరాళం ఇస్తున్న రమణారెడ్డి

దొనకొండ: మన దొనకొండ మన శివన్న కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేసినందుకు ఆ పార్టీ మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన ప్రతి ఒక్కరినీ పిలిపించుకుని పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. దొనకొండకు మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని, దాన్ని పరిష్కరించేందుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివన్న కృషి చేస్తారన్నారు. మనలో ఏమైనా సమస్య ఉంటే ఇబ్బందులు పడకుండా కలిసి మెలిసి పని చేయాలన్నారు. 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో శివన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని రమణారెడ్డి తెలిపారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, కోఆప్షన్ సభ్యుడు షేక్ గఫార్, ఎంపీటీసీలు గుంటు అమ్మాజీ అజయ్, తాల్లూరి లక్ష్మీ నగేష్, షేక్ అబ్దుల్ గఫూర్, తమ్మినేని సుబ్బారెడ్డి, వీరపనేని చెన్నయ్య, డోలా చంద్రా, నూనె రామచంద్రారెడ్డి, పాపారావు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి రూ.లక్ష విరాళం

దొనకొండ: మండలంలోని చందవరంలో గ్రామస్తులు మూకుమ్మడిగా సీతా రామ లక్ష్మణ నూతన దేవాలయం నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల కోరిక మేరకు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి గుడి నిర్మాణానికి, ప్రతిష్ఠ కార్యక్రమానికి లక్ష రూపాయలు సమకూర్చారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి గ్రామస్తులకు విరాళం అందజేశారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

పొదిలి రూరల్: మండలంలోని తలమళ్ల సచివాలయాన్ని మంగళవారం తహసీల్దార్ మహమ్మద్ జియా ఉల్‌హక్ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించిన అనంతరం నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కింద మంజూరు చేసిన జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ అమలు తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేసిందన్నారు. ఇప్పుడు ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించి వారికి ఇంటిపై సర్వ హక్కులు కలిగేలా చర్యలు తీసుకుందన్నారు. ఇంటి పట్టా పొందిన ప్రతి లబ్ధిదారుడు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట వీఆర్వో కె.సుబ్బారావు ఉన్నారు.



తలమళ్ల సచివాలయంలో సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్

నేడు బూత్ కన్వీనర్ల సమావేశం

యర్రగొండపాలెం: స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నియోజకవర్గ స్థాయి బూత్ కన్వీనర్ల సమావేశం ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపత్రి చంద్రశేఖర్ పాల్గొని బూత్ కన్వీనర్లను పరిచయం చేసుకుంటారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

యోగానంద నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

పెద్దారవీడు: మండలంలోని తోకపల్లెలో శ్రీ సద్గురు యోగానంద నరసింహస్వామి, 68వ పుట్ట తిరునాళ్ల మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు భవానీప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి తీర్థపు బిందెతో పంచామృతాభిషేకం, మంత్ర పుష్ప నీరాజనం, తదితర పూజలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు పుట్టకు పసుపు, కుంకుమ, పాలు, పండ్లు, పూలమాలతో పూజలు చేశారు. ట్రాక్టర్‌పై స్వామి చిత్రపటం పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి దీక్షా స్వాములతో పాటు భక్తులు భక్తి పాటలు పాడుకుంటూ వీధుల్లో ఊరేగింపుగా ఆలయం ప్రాంగణానికి చేరుకున్నారు. దీక్షా స్వాములు నరసింహస్వామి హోమం అనంతరం దీక్షా స్వాములు దీక్ష విరమణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం భారత కోలాటం, రాత్రి తోకపల్లి వారిచే భక్తప్రహ్లాద నాటకం ప్రదర్శించారు. భక్తుల కోసం మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు మోటార్ సైకిల్ స్లో పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



ఊరేగుతున్న నరసింహస్వామి

సత్తాచాటిన బాపట్ల జిల్లా ఎడ్లజత

పెద్దారవీడు: మండలంలోని తోకపల్లి గ్రామంలో సద్గురు యోగానంద నరసింహస్వామి, 68వ పుట్ట తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రస్థాయి సీనియర్ ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన హోరాహోరీగా మంగళవారం జరిగింది. బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన వీరాస్వామిచౌదరి ఎడ్ల జత 1652 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలవగా మొదటి బహుమతి శ్రీలం హరీష్‌రెడ్డి, బబూరి మురళీకృష్ణారెడ్డి కలిసి రూ.40 వేలు అందజేశారు. వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన రమణారెడ్డి ఎడ్లజత 1624 అడుగులు లాగి రెండో స్థానంలో నిలవడంతో సర్పంచ్ జిల్లెల మల్లీశ్వరిరామిరెడ్డి రూ.30 వేలు అందజేశారు. గిద్దలూరు పట్టణానికి చెందిన దేమా శ్రీరాములు ఎడ్లజత 1607 అడుగులు లాగి మూడో స్థానంలో ఉండగా నరాల పిచ్చయ్యయాదవ్ భార్య సత్యవతి రూ.20 వేలు ఇచ్చారు, బేస్తవారిపేట మండలం జేసీ అగ్రహారం గ్రామానికి చెందిన లక్కు మునయ్య ఎడ్లజత 1445 అడుగులు లాగి నాల్గో స్థానం సాధించడంతో అభినవ్ కుమార్ రూ.10 వేలు ఇచ్చారు. బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన వీరాస్వామిచౌదరి ఎడ్లజత 1294 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలవగా నెదుళ్లపల్లి శ్రీనివాసరావు రూ.5 వేలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వెన్నా బోడిరెడ్డి, చింతలచెరువు శ్రీనివాసరెడ్డి, మేకల శ్రీనివాసయాదవ్, జిల్లెల చెన్నారెడ్డి వ్యవహరించారు.



హోరాహోరీగా పోటీ పడుతున్న ఎడ్లజత